విజయం :

# అత్త నేర్పిన పాఠం ★

పసుపులేటి
కోటీశ్వరరావు

★

జమీందారుగారింట్లో వివాహం జరుగుతోందనే గాని అక్కడి వాతావరణం ఏమంత ఉత్సాహజనకంగా అగుపించటంలేదు. బాజాభజంత్రీలు కూడా గొంతులు చించుకుని అరవటంలేదు. కొడుకు పెళ్ళిసమయంలో మామూలుగా కర్ర పెత్తనం చెలాయిస్తూ తిరుగుతోండవలసిన ముసలి జమీందారుగారు అసలు పొడసూపనే లేదు—దీంతో—జమీందారుగారింట్లో పెళ్ళి కోసరం కని పెట్టుకూర్చున్న వాళ్ళకందరికీ నిరాశే కలిగింది-

జమీందారుగారి నాలుగంతస్థులభవనంలోని మూడో గదిలో—ఇరవై రెండేళ్ళ పెళ్ళికొడుకు సత్యేంద్రుడు ప్రథమభార్య ఫొటో ముందర నిల్చుండి కన్నీళ్లు రాలుస్తున్నాడు.

ఇంకా - అంటున్నాడూ - 'చూస్తున్నావా ప్రభా-నాకు మళ్ళీ పెళ్ళట చేసుకోమంటావా?'

బొమ్మ ఏం సమాధానం చెబుతుంది? ఒక వేళ చెప్పగలిగినా యీ విషయమై ఏం చెప్పి ఒప్పిస్తుంది—

బొమ్మలో మాటలకోసం జీవం లేకపోయినా—సత్యేంద్రుడి భ్రమైనా బొమ్మగా మారి సమాధానం చెప్పివుండేదేమో—ఇంతలో అతను మేనత్త గదిలోకి వచ్చి బయటకు యీడ్చుకుపోకున్నట్టయితే.

'ఏం సత్యేంద్ర్. పిచ్చివాడవౌతున్నావా ఏమిటి? అవతల పెళ్ళివాళ్లు వింటే ఎలా వుంటుంది?'

—వింటే ఎలా ఉంటుందో సత్యేంద్రుడు ఊహించుకోలేకపోయాడు. ఒకరు వినకండా వుండేందుకై తన హృదయాన్ని తానెందుకు మోసగించుకోవాలి. తన భావాలను పైకి పొక్కనీకుండా తొక్కివుంచే హక్కు వాళ్ళ చెవుల కెక్కడ వుంది, తన హక్కుభుక్తమైన వ్యక్తిత్వాన్ని రద్దుపరచుకునేందుకు వాళ్లు తన కేమౌతారు? వాళ్ళకి తనకీ ఏమిటి సంబంధం—

వాళ్లు యెవరైనా, తనకి యేమైనా—మరి ఇంకా ఏది ఏమైనా ఆఖరుకు పెళ్లిపీటలమీద కూర్చోటంమటుకు తప్పలేదు సత్యేంద్రుడికి—


...  ...  ...

శోభ కాపురానికి రావటానికి అట్టేకాలం పట్టలేదు. నవనవలాడే యౌవనంతో చాలా అందంగానే వుంటుంది. కళ్లుకూడా కళకళలాడుతూ వుంటాయి. జుటున్నూ ఒత్తుగా నల్లగా ఒంకిలు తిరిగి వుంటుంది...అయితే ఏం లాభం? సత్యేంద్రుడు వాటి మోహమేనా చూడనప్పుడు-అసలు ఆ ఇంట్లో శోభ అనే అతనిభార్య ఉన్నదన్న విషయమే అతనికి పట్టనప్పుడు—

రాత్రిళ్లు దగ్గరగా పడుకున్నప్పుడుకూడా ఒకళ్లనొకరు పలకరించుకోరు. సత్యేంద్రుడు అనుకుంటాడు "ప్రభే గనక బ్రతికివుంటే ఇది యెంత బాగా వుండేదో" అని.

శోభకి అడుగటానికి అవకాశా లేవీ? ఒక వేళ ఆమె మానవహృదయంతో జన్మించి వుండకపోతే ఏమైనా ఆలోచించి వుండేదేమో? శోభా-నువ్వు యీ విషయమై దేనికని ఆలోచించవ్? ఎందుకని నీ భర్తను నీ వైపుకు త్రిప్పుకోవ్? అని నిలదీసి ప్రశ్నిస్తే మాత్రం—దానివల్ల ఏమిటి ప్రయోజనం. ఇరవై రెండేళ్ళ సత్యేంద్రుడు భార్యపట్ల ఇంతటి విముఖతను ప్రదర్శిస్తున్నాడంటే—అందుకు గల కారణాన్ని, అతని మనస్తత్వాన్ని గ్రహించటానికి శోభకెలా సాధ్యపడుతుంది—

ఆలోచనకి కరవైన ఆమె హృదయసౌధాన్ని కన్నీళ్ళు ఆక్రమించుకున్నాయి. శోభ హృద




మన ఆహారంలో శరీరదార్ఢ్యతకై ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు ఇంతింత ఉండాలన్నమాట తెలిసేకూడా లోపాలను గమనించకుండా మనకలవాటు అయిన ఆహారమును మాత్రమే తీసుకుంటాము.

మన ఆహారములో సాధారణంగా విటమిన్లూ ఒకటి రెండు ఖనిజలవణాలూ మొదలైన శరీర రక్షణకు కావలసినవి లోపిస్తున్నాయి. ఈ లోపం తీర్చడానికే అనేక విటమిన్ల సారమిశ్రమముతో మెక్లెక్ వారి "మల్టివిటమిన్" అనే బిళ్లలు తయారయాయి. ఇదిగాక ప్రొటీన్లు మొదలైన యితర మూలవస్తువులు లోపించినచోట కావలసిన ఇతర పోషక ఆహారాలున్నాయి. అందుచే మీరు అలవాటు వడ్డయే ఆహారమే తీసుకున్నా లోపాలను సవరించుటకు మెక్లెక్ వారి పోషకఆహారములను తీసుకొనుట ఆరోగ్యానికి అత్యావశ్యకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**మెక్లెక్**
**న్యూట్రిమెంట్సు**

*మీ ఆహార పదార్థాలను సమపాలనచేయును*

నవివరాలను ఈ క్రింది వారినడగండి.

**మెక్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్.**

99, ఎ. ఆర్మినియన్ స్ట్రీట్ జి. టి. మద్రాసు.

MNP.44 Telugu

యుండిందా ఇప్పుడు కన్నీరే మరి! ఒక్క శోభే ఏం? శోభ స్థితిలో వున్న మరే ఇతర పదహారేళ్ళ బాలిక హృదయంలోనైనా కన్నీళ్లు కాక మరేముంటుంది!

ఒకరోజు ప్రభ బొమ్మ ముందర కూర్చుండి సత్యేంద్రుడు అనుకోటం శోభ విన్నది—

'ప్రభా— చూస్తున్నావా నా సంసారాన్ని. నీ స్థానం జాని కివ్వాలట. అదెవరు నాప్రక్క పడుకోటానికి. నిన్ను మర్చిపోవాలట గూళ్ళా వెగా. నీతో ఏకాంతంగా గడపనీకుండా చేసేందుకు వచ్చినట్టుంది అది. వచ్చినందుకు అనుభవిస్తోందిలే...'

సత్యేంద్రుడి విముఖత తనపట్ల దేనికో శోభకు అర్థమయింది. అయితే యీ ఇంట్లోకి రావటంలో తన అపరాధం ఏముంది. తనే మొహా ముందుగా వెళ్ళి చూపుల కని సత్యేంద్రుణ్ణి దర్శించి పోయిందా? అతనే అయిష్టతను ప్రదర్శిస్తున్నా కొద్దీ పట్టి బలవంతాన పెళ్ళి చేసుకుందా? అతనే వచ్చాడు. వచ్చి తన్ను చూచి యిష్టపడ్డాడు. ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాడు. అతనింట్లో వాళ్ళ బలవంతాన పెళ్ళి చేసుకోవటంలో తన అపరాధం ఏమిటి? అతని దుర్బలత్వానికి తానా కారణమ్రాలు. అతని నైతికబలహీనతకి త్యాగి అవతరించిన అవమానాన్ని తానెందుకు అనుభవించాలి?

శోభలో ఇలాంటి ఆలోచనలు పనిచేయ మొదలెట్టాయి. సత్యేంద్రుడి మనస్తత్వాన్ని ఆమె అవగాహన చేసుకుంది. అయినా శోభ చాలా తెలివైన పిల్ల— మాట బైటపడనీ లేదు—

'నాయనా సత్యేంద్ర. శోభని మాడు బొజ్జా— రోజూ రోజుకీ కుళ్ళా కృశించి పోతోంది' సత్యేంద్రుడి మేనత్త కన్నీళ్లు తుడుచుకుంటూ అన్నది. ఆవిడకి శోభ అంటే చాలా అభిమానం. శోభ జీవితాన్ని చూచి జాలితో కొనకొన్నాళ్ళు అనే తన్ను తాను తిట్టుకుంది!

'అందుకు నన్నేం చేయేది.'

'పెళ్ళిచేసుకుని దాన్నిలా పట్టించుకోకుంటే ఎలా.'

'నేను కోరి చేసుకున్నానా పెళ్ళి.'

'శోభవచ్చి నిన్ను బలవంతం చేసిందా మరి.'

'శోభ బలవంతం కాకుంటే— మీ బలవంతం.'

'మా బలవంతంవల్ల లొంగిపోయిన నీ దుర్బలత్వానికి ప్రతిఫలం నువ్వే అనుభవించాలి. లేకుంటే నిన్ను బలవంతం చేసిన నేరానికి మేం అనుభవించాలి— కాని శోభ ఏం చేసింది? ఇందులో



వాటర్ ప్రూఫ్ దుస్తులు ధరించిన వయ్యారి

* ఆనంద్వాణి

దాని బాధ్యత ఏముందీ అది అనుభవించటానికి'— సత్యేంద్రుడి మేనత్త లోకజ్ఞానం బాగా సంపాదించిన విజ్ఞురాలు. ఈ మాటలు అనేసి ఆమె చరచరా వెళ్ళిపోయింది.

సత్యేంద్రుడికి తన దుర్బలత్వం ఇప్పుడిప్పుడే చూచాయగా తెలుస్తోంది. అయినా అతను ఆ దుర్బలత్వ దోషాన్ని తన ఒక్కడే నెత్తిన రుద్దుకోకండా, ఆ దుర్బలత్వం, కార్యసాధనలో గోచరించటానికి తోడ్పడిన శోభకు కూడా పంచిపెట్టాలని ప్రయత్నిస్తున్నాడు—తన దుర్బలత్వంనుండి తన్ను తాను రక్షించుకోలేని వ్యక్తి ఇతరుల్నెలా రక్షించగలుగుతాడు—అసలు తన దుర్బలత్వం బయటపడటానికి కారకు లెవరు? శోభ కాదూ—

ఇలాంటి ఆలోచనలతో సత్యేంద్రుడు బుట కలు వేస్తున్నాడే కాని తన మాటలన్నీ తలుపు చాటున వుండి శోభ వింటున్న విషయం అతనికి తెలిదు. శోభ వింటూఉన్నదన్న సంగతి అతనికి తెలిసేఉన్నట్లయితే—సంభాషణ బహుశా మరో రూపం దాల్చి ఉండేదేమో—

ఆయుర్వేద వైద్యనిలయం వారి
'లుకోరియా క్యూర్'
★
స్త్రీలకు తరచు సంభవించు శ్వేతరక్తప్రదర రోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సంవత్సరముల అనుభవముచే చెప్ప గలుగుచున్నాము. ఇంకను దీనిని సేవించుట వలన ఇతర గర్భాశయ వ్యాధులన్నియు నిర్మూలమై వంధ్యత్వము తొలగును. అనేకమంది దీర్ఘరోగులకు వాడి గుణము పరీక్షింపబడిన ఆయుర్వేద ఔషధరాజము.
90 మాత్రల ప్యాకెట్ రు. 2-8-0
(ప్యాకింగ్, పోస్టేజి అదనం)
★
గమనింపుః మా చిరునామా మార్పు గమనింపుడు
ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడు పేట, మచిలీపట్నము.
అన్ని మందులషాపులలోను దొరకును.

ఒక వారం రోజుల్నుంచీ సత్యేంద్రుడికి శోభ ప్రవర్తనలో భేదం కనిపిస్తోంది—రాత్రిళ్ళు ఊరికే నే అతని ప్రక్కనే పడుకోటానికి రావటంలేదు. పడుకుంటూవున్న రోజుల్లో అతను ప్రభువు కళ్ళు కుని అనుకునేవాడు 'ఇదెవరు ఇక్కడ పడుకోటానికి' అని—ఇప్పుడు తన ప్రక్కనే శూన్యం కనిపిస్తూవుంటే సత్యేంద్రుడికో అనుమానం వేయసాగింది— తన ప్రవర్తన శోభలో తనంటే అసహ్యం రేకెత్తించిందేమో అని—

ఈ అనుమానం కలగటంతోనే సత్యేంద్రుడు ఆంతరంగికంగా బాధపడటం మొదలెట్టాడు. తనంటే శోభకు అసహ్యమా? తన ప్రవర్తన తన్ను ఆమె ముందర నీచాతినీచుణ్ణి చేసిందా? ఇన్నాళ్ళూ తన్ను బతిమాలుతూన్నట్లు కనుపించే ఆ మూగచూపు తను ఇక చూడలేడా?

మర్నాటినుంచీ మరీ స్పష్టంగా శోభ ప్రవర్తనను కనిపెడుతున్నాడు సత్యేంద్రుడు. ఒకప్పుడు అతను శోభకోసం ఇంత ప్రత్యేక శ్రద్ధ చూపుతాడనికాని, ఇంతకాలం వినియోగిస్తాడని కాని అతను అనుకొని వుండడు. అప్పట్లో ఆ విషయం ఎవరైనా చెప్పివున్నా అతను నమ్మేవాడుకాడు. కాని ఇవ్వాళటి సత్యేంద్రుడిలో—తనంతటతాను మళ్లీ దుర్బలత్వానికి లోనవుతున్నాడనే జ్ఞానమే లేదు—

రోజూ సత్యేంద్రుడు షికారునుంచి రాగానే శోభ కోటు అందుకునేది. ఆనాడు అసలు కనుపించనేలేదు. భోజనాలదగ్గరమాత్రం కనుపించి అతను అక్కడ వున్నట్టు లెక్కచెయ్యకుండానే నవ్వుతూ తిని వెళ్ళిపోయింది:

—శోభ నవ్వుతోంది—సత్యేంద్రుడు అదిరిపడ్డాడు—

తను నిరాదరణ చూపుతున్నందుకు ఆమెకు విచారమే లేదా? తను ఏహ్య భావంతో సంచరిస్తోన్నా ఆమె ఎలా నవ్వగలుగుతోంది—తన ఆదర అనాదరణలతో ఆమెకు సంపర్కే లేదా? ఆమె దృష్టిలో తను అంతటు చులకనైపోయాడా? తన ఆగ్రహానుగ్రహాలు ఆమె జీవితంమీద ఏమీ పని చెయ్యలేవా?

రాత్రి గదిలోకి వెళుతూ సత్యేంద్రుడు 'శోభా' అని పిల్చాడు మొట్టమొదటిసారిగా—

పళ్లోకి వెళుతోన్న శోభ ఆగి 'ఏం' అన్నట్లు చూచింది.

'తమలపాకులు తెచ్చిపెట్టు'

'నాకు తలనొప్పిగా వుంది—మంగీ—బాబు గారికి తమలపాకులు కావాలిట. పట్టుకెళ్ళి ఇవ్వు' వెళ్ళిపోయింది!

సత్యేంద్రుడు నిశ్చేష్టుడై నిలబడి పోయాడు. నోటమాటరాలేదు, దిగాలు పడిన గుండెతో తిన్న తిన్నగా గదిలోకి వెళుతూ—

'ప్రభే అయితే ఇలా చేస్తుందా' అనుకున్నాడు.

మర్నాటినుంచీ శోభకు ఉత్తరాలు రావటం ఎక్కువయ్యాయి. రోజుకొక ఉత్తరం ఊడి పడుతూ వుండేది. ఆమె పుట్టింటిదగ్గర్నుంచి వచ్చే ఉత్తరాలు సైతం సత్యేంద్రుడి పేరనే వుండేవి. ఇక ఆవిడకు ఉత్తరాలు వ్రాసే స్నేహితురాండ్రెవరూ ఉన్నట్టు అతను వినలేదు.

సత్యేంద్రుడికి యీ ఉత్తరాల విషయంలో ఇప్పుడు అనుమానం బాగా పట్టుకుంది. శోభ తన్ను ఇలా నిర్లక్ష్యంచెయ్యటానికి యీ ఉత్తరాలే కారణమేమో. ఫలానా సత్యేంద్రుడిభార్య ఇటువంటి ప్రవర్తన గల వ్యక్తి అని నలుగురూ అనుకుంటే, నాలుగుగోడలమీదికీ ఎక్కి ఊరకుంటే, తనకి యెంత అప్రతిష్ట. తనొక చేతగాని వాడైపోడూ? తను ఇక నలుగుర్లో తలయెత్తుకుని యెలా తిరగ్గలుగుతాడు. అందుకు తను శోభని దూషిస్తేమాత్రం యేం ప్రయోజనం. తప్పు తన దగ్గర వుంచుకుని. తనలాంటి యౌవనంలోనే వుంది శోభ కూడా. యౌవనం జయించటం యెవరి తరం? ప్రభ బ్రతికివున్న రోజుల్లో తను నిగ్రహించుకోగలిగాడా?

అనుకున్నాడూ 'పాపిష్టిముండ ప్రభే నన్ను ముంచి వెళ్ళిపోయింది. అది బ్రతక్కుండా ఎందుకని చావాలి. చావకుండావుంటే నాకీ తిప్పలన్నీ ఉండేవి కావుగా!'

... ... ...

'శోభా నీ నడవడి ఏమంత సవ్యంగాలేదు'

సత్యేంద్రుడే అంటున్నాడు—

'ఎందుకని' ఆ గొంతులో భయపడుతోన్న సూచనలేవీ సత్యేంద్రుడికి గోచరించలేదు.

'రాత్రిళ్లు కనిపించటం లేదేం' బుగ్గలు సొట్టలు పడేట్టు నవ్వి అన్నది "కనిపించటం దేనికి?"

సొట్టలుపడిన బుగ్గల్లో వెన్నెల దాక్కున్నట్టుగా వుంది సత్యేంద్రుడికి. ఇంతటి అందమైన భార్యను ఇంట్లోవుంచుకునే ఇన్నాళ్ళూ వృధాచేశానే అనుకున్నాడు. అయినా తన్ను అసహ్యించుకుంటుందేమో!

'శోభా నేనంటే నీ కిష్టమేనా'

ఎవరు? సత్యేంద్రుడేనా ఆ అడగటం. ఆ వింటంగూడా శోభేగా. బొమ్మల్లోని ప్రభ కాదు గదా—

అయినా శోభ చాలా తెలివైన పిల్ల.

'ఈ మీ ప్రశ్నకు సమాధానం చెప్పటం అనవసరమనుకుంటాను'

'అసహ్యం లేదుగా'

శోభ చిరునవ్వు నవ్వి అన్నది 'మనిషికీ మనిషికీ మధ్య అసహ్యమేమిటి'

ఈ సమాధానం సత్యేంద్రుడికి తృప్తినివ్వలేదు తన విషయమై ఆమెలో ఏవిధమైన అభిప్రాయం వుందో? నీచుడనుకొంటూ వుందో? పురుషుడు కాడనుకొంటూందా? ఇక ఎప్పటికైనా ఆ సొట్ట బుగ్గలు చుంబించే హక్కు ఛక్తమవుతుందా—హృదయపూర్వకమైన ప్రేమచినుకులు చిలికిస్తుందా—తను నిరసిస్తే ఏడ్చేరోజు తిరిగివస్తుందా—

'పోనీ గాని — ఆ ఉత్తరాలన్నీ రావటం ఎక్కణ్ణుంచి'

శోభ ముఖం జేవురించింది. రువ్విన రాయి గాలిలో గురితప్పి, తిరిగి వాయుసంచలనంవల్ల గురిగా దూసుకుపోతున్నట్లున్నాయి సత్యేంద్రుడి హృదయంలోకి ఆమె చూపులు—

'మీరు రాత్రుళ్లు అంత ప్రొద్దుపోయేవరకూ ఎక్కడ వుంటున్నారు'

—సూటిగా అడిగేసింది. ఇప్పుడు సత్యేంద్రుడు తికమకపడ్డాడు. అయినా తను పురుషుడు. తను ఎక్కడ వుంటున్నదీ, ఏంచేస్తున్నది తన భార్యకు దేనికని చెప్పాలి.

'నీ కెందుకు'

'మరి నా ఉత్తరాల సంగతి మాత్రం మీ కెందుకు'

'నీ భర్తని కనక—నీమీద హక్కుంది కనక'

శోభ నవ్వి అన్నది 'హక్కు వున్నది ఒక్క భర్తకు భార్యమీదేనా? ఆ హక్కు భార్యకు

భర్తమీద లేదూ? నాకు సమాధానం యిచ్చే బాధ్యత నా భర్తకు లేనప్పుడు—అడిగి తెలుసుకునే హక్కు నాకు లేనప్పుడు—ఆ హక్కు మీకుమాత్రం యెక్కడిది? అయినా చెబుతున్నాను—స్నేహితుల దగ్గర్నుంచి'

'అంటే ఏ రకపు స్నేహితులు'

'ఎన్నిరకాలు వుంటారో నాకెలా తెలుస్తుంది'

సత్యేంద్రుడి నోటికి బీగంపడింది. అది ఇప్పట్లో విడివడే సూచనలుకూడా యేమీ అవుపించటము లేదు. ఇప్పుడు అతడి హృదయంలో 'ఆలోచన' రాజ్యం చేస్తోంది—

స్నేహితులట! స్నేహితులు. ఎవరో యీ స్నేహితులు. ఇవతల తన భర్తగా ఉండగా తన అనుమతిలేకుండా ఇతర్లతో స్నేహమేమిటి. ఊపిరి తిరక్కుండా యీ జవాబు లేమిటి? వాళ్ళకి జవాబు లివ్వటంలో తనుగూడా పట్టుంలేదా- ఇదేనా హైందవ పత్నీధర్మం—

ఇన్నేళ్లు హైందవాచారాలను కన్నెత్తైనా చూడకుండా, బ్రహ్మసమాజంలో చేరిపోవాలని అప్పుడప్పుడు సిద్ధాంతీకరించుకుంటూవుంటే సత్యేంద్రుడిలో ఇప్పుడు ఒక్కమారుగా హైందవాచారాలమీద శ్రద్ధాభక్తులు పొంగిపొర్లినై. స్వార్థంతో కళ్ళు మూసుకుపోయినవాళ్ళు జీవితాశయాలనుగూడా విస్మరిస్తారు కాబోలు మరి—

శోభని నిలదీసి అడుగుదామనుకున్నాడు-కాని అడగలేదు—తన స్నేహితుల మాటా, తన ఉత్తరాలమాటా, తన తిరుగుళ్లమాటా, తన నడవడిక మాటా—ఆమె అనుమతిమాటా అన్నీ సాగదీసి అడుగుతుందేమోనని!!!

సత్యేంద్రుడి బుర్ర సినిమారీలులా తిరిగిపోతోంది. అతను చేస్తూవచ్చిన అపచారం ఇప్పుడు అంతుపడుతోంది. తను శోభద్వారా కోరుతూన్న ఆచారాలను తానెంతవరకూ ఆచరణలో పెడుతూ వున్నదీ ఆలోచించినకొద్దీ అతని నేరం బైటపడుతోంది.

ఇప్పుడు సత్యేంద్రుడు అనుకున్నాడూ 'ప్రభను ఆదరించి ఆదరణ పొందాను. శోభను అదరించకుండా అనాదరణ పొందలేదు' అని.

తనవల్ల ఆమె యౌవనంలో యెంత అడవిని కాచిన వెన్నెలైందీ అతను లెఖవేసిన కొద్దీ సత్యేంద్రుడి రెండుకళ్లూ నీళ్లతో నిండిపోయాయి—

అతణ్ణి ఇప్పుడు బాధిస్తున్నదల్లా ఒక్కటే అనుమానం-శోభ తన్ను క్షమించి తిరిగి స్వీకరిస్తుందా?

'శోభా-దుర్గుణ ప్రవృత్తి గల వ్యక్తులు జీవితంలో ఏ ప్రత్యేక పనీ స్వంతంగా నిర్వర్తించలేరు. జీవితాంతంవరకూ వారిని సరైన మార్గాన నడిపించేందుకు వాళ్ల జీవిత నావలకు చుక్కానిపట్టే నావికుడు తప్పనిసరిగా అవుసరం—నదిమధ్యన వున్నవాళ్ళు నౌకను యెక్కేవరకూ నావికుడికి కష్టాలే-నన్ను క్షమించు' అనకట్టలు తెంచుకున్న కన్నీటి కెరటాల ప్రవాహంలో సత్యేంద్రుడు శోభ పాదాలను తాకేందుకు సిద్ధపడుతున్నాడు—శోభ కళ్లలో నీళ్లు తిరిగినై—

'అయ్యో-తప్పు-ఆ పని చెయ్యకండి. నేను మీ దాన్ని కాదూ. ఎందుకూ ఆ ఆవేదన—ఊరుకోండి.

కన్నీటి కెరటాల మధ్య ఇద్దరి హృదయాలూ శుభ్రపడి వినూత్న కాంతులతో మెరుస్తూ ఏకమయ్యాయి.

... ... ...

రాత్రి పూలపాన్పుమీద అలసిసొలసి సత్యేంద్రుడి ఒళ్లో తలదూర్చి పడుకున్న శోభ చెప్పింది.

'స్త్రీ తనంత తా వలచి వెంటపడితే పురుషుడి దృష్టిలో చులకనై పోతుంది. తన్ను ఎల్లప్పుడూ కోరే జీవి వుందికదా అనేదాన్ని లక్ష్యమే చెయ్యరు. కాని తనకి సంబంధించిన వ్యక్తి తను నిర్లక్ష్యంగా చూడటం సహించలేరు. ఆ హృదయాన్ని తమవైపు త్రిప్పుకోవటానికి, ఆ వ్యక్తిని జయించటానికి ఆవేదన పడతారు. బెట్టే స్త్రీని సంరక్షించే ఆయుధం—ఇది మీ అత్తగారు నాకు నేర్పిన పాఠం— నా ద్వారా మీరు నేర్చుకున్న గుణపాఠం - అనుమానించకండి- ఆ ఉత్తరాలన్నీ నేను వ్రాసుకున్నవే—మీరే పడిపోయారు సాక్షిగా బుట్టలో—'

మేనత్త అనుభవజ్ఞానానికీ, తెలివితేటలకీ, శోభ నటనాసామర్థ్యానికీ, అందచందాలకూ ఆశ్చర్యపడటం అయిపోయాక సత్యేంద్రుడు నవ్వుతూ అన్నాడు—

'నీ బుట్టలో-అను'

'ఊరుకుం......'—ప్చ్...ప్చ్...!

మిలమిల మెరసే చంద్రుడు కిలకిల నవ్వుతూ మబ్బుల మాటుకు తప్పుకున్నాడు—

(శరత్ కి క్షమాపణలతో)